



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 08 ఏప్రిల్ 2026 పేజీలు : 04


# పురంలో 52 వార్డులు.. 1,32,096 ఓటర్లు

26 వరకు పునర్విభజన ప్రక్రియ : మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



పునర్విభజన పరిశీలిస్తున్న కమిషనర్

హిందూపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో మున్సిపాలిటీలు కార్పొరేషన్లు నగర పంచాయతీలలో వార్డుల పునర్విభజన ప్రక్రియ ఈనెల 9 లోపు చేయాల్సి ఉండగా దానిని పొడగిస్తూ ఈనెల 26వ తేదీ లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచనల మేరకు పట్టణంలో వార్డుల పునర్విభజన ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నామని వివరించారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మొత్తం 30 మంది ఉద్యోగులతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వార్డుల పునర్విభజన సమర్థవంతంగా చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. శాటిలైట్ చిత్రాల ద్వారా పట్టణంలో వార్డులకు బౌండరీలు ఏర్పాటు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కూడా విభజన ప్రక్రియను కమిషనర్ స్వయంగా తనిఖీలు చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. గతంలో వార్డుల పునర్విజన అస్తవ్యస్తంగా జరిగిన అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 2 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కాగా ప్రభుత్వం చెప్పిన విధివిధానాల ఆధారంగా ఓటర్ల సంఖ్య ఒక్కో వార్డులో 2,200 నుంచి 2,900 ఓటర్ల లోపు ఉంటుందని, సరాసరి 2,500 ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జనవరి 1, 2026 లెక్కింపు ఆధారంగా 1,32,096 మంది ఓటర్లు హిందూపురం మున్సిపాలిటీ లో నమోదు అయి ఉన్నారని చెప్పారు. ఈనెల 26వ తేదీన సాయంకాలం వార్డుల పునర్విభజన ప్రక్రియ ప్రజల సౌకర్యార్థం ప్రచురిస్తామని చెప్పారు. తదుపరి ఏప్రిల్ 27 నుంచి మే మూడో తేదీ వరకు ఓటర్ల నుంచి అభ్యంతరాలు, సూచనలు వస్తే స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే, ఎంపీ సూచనలు కూడా తీసుకొని జిల్లా కలెక్టర్ ద్వారా మున్సిపల్ డిఎంఏకు వివరాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. డిఎంఏ నుంచి ప్రభుత్వానికి నివేదిక వెళ్ళిన తర్వాత గెజిట్ నోటీస్ విడుదలవుతుందని చెప్పారు.

# పార్టీ బలోపేతంలో మహిళా విభాగం ఎంతో కీలకం

- కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

వైసిపి బలోపేతంలో మహిళా విభాగం ఎంతో కీలకమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైసిపి మహిళా విభాగం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మనోహరిలు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ లతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై మహిళా నేతలతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సమాజా భివృద్ధి, కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేటి సమాజంలో మహిళల ప్రాధాన్యత పెరిగిందని, రాజకీయ అవసరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తే శాసనసభ, పార్లమెంట్‌లో ప్రాధాన్యత పెరుగుతుందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మహిళా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళా రక్షణను పూర్తిగా విస్మరించారని రోజురోజుకు మహిళలపై అకృత్యాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. వైసిపి మహిళా విభాగం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. వైసిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. రోజురోజుకు రాష్ట్రంలో



సమావేశానికి హాజరైన వైసిపి మహిళా నేతలు

మిగతా 3లో...

# ఆర్డీఎస్ఎస్ పనులు 100 శాతం పూర్తి చేయాలి

పీఎం సూర్య ఘర్ మీద క్యాంపెయిన్ చేపట్టాలి : ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 07 ప్రభాతవార్త

జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పథకం పనులు 100 శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఏపీఎస్పిడిసిఎల్ కార్యాలయంలో విద్యుత్ శాఖలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాల పురోగతి, సానుకూల ప్రజా అవగాహనపై విద్యుత్ శాఖ సమీక్షా సమావేశాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఇందులోభాగంగా ఆర్డీఎస్ఎస్ పథకం, వేసవిలో విద్యుత్ సరఫరా, కొత్త వ్యవసాయ సర్వీసులు, సమస్యలు, పీఎం సూర్య ఘర్, తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 11 కెవి ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం 329 ఫీడర్ల పరిధిలో 746 గ్రామాలను కవర్ చేస్తూ పనులు చేపట్టగా, ఇందులో 110 ఫీడర్ల పరిధిలో పనులు పూర్తి చేయగా, మరో 129 ఫీడర్ల పరిధిలో పనులు మొదలు పెట్టాల్సి ఉండగా, మరో 90 ఫీడర్ల పనులు జరుగుతున్నాయని, పీఎం సూర్య ఘర్ మీద క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. సూర్య ఘర్ కింద మొత్తం 12,268 సర్వీసులు రిజిస్టర్ చేసుకోగా, అందులో 3,064 సింక్రనైజ్డ్ కాగా, 2,721 మందికి సబ్సిడీ అందించడం జరగగా, ఈ కార్యక్రమం కింద ఎప్పటికప్పుడు గట్టిగా మానిటర్ చేయాలని ఆదేశించారు. తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోతే పారే నీళ్లలోనే గేట్ పెట్టాం.. పంటలు కాపాడామన్నారు. ఒకే సీజన్ లో టెండర్లు పిలిచామని, గేట్లు పెడుతున్నామని, 3 నెలల్లో 33 గేట్లను దేశంలో ఎవరూ పెట్టలేదని, ఇప్పటికే డ్యాంకి 18 గేట్లు పెట్టామని, మిగిలినవి నెల రోజుల్లో పెడతామన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఈఈలు రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, పద్మనాభ పిళ్ళై, శ్రీకాంత్ రెడ్డి, రవిశంకర్, ఏడిలు, జేఈలు, ఏఈలు, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అదాని పవర్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తోనే మహిళా సాధికారత సాధ్యం

- జిల్లా స్థాయి వైసిపి మహిళా విస్తృత సదస్సు



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

హిందూపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మహిళా సాధికారత వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి స్పష్టం చేశారు. హిందూపురం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం సాయంత్రం శ్రీ సత్యసాయి జిల్లా స్థాయి మహిళా విభాగం సదస్సు ఏర్పాటు చేశారు. సందర్భంగా వైసీపీ నియోజకవర్గ గుడ్డంపల్లి వేణురెడ్డి ఘన స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ, జోనల్ విభాగం ప్రెసిడెంట్ ఎస్ విజయ మనోహరి, గాజుల శ్వేతా రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి మహిళా విభాగం అధ్యక్షురాళ్ళు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి మహిళలకు ఏమి చేశారో అని నిలదీశారు. అదే విధంగా మహిళలకు ఎన్నో పథకాలు ఇస్తామని ఎన్నికల్లో చెప్పి ఇప్పటివరకు ఏదీ ఇవ్వకుండా ఉచిత గ్యాస్ అన్నారు. గ్యాస్ తుస్సు మన్నదని, బిసి మహిళలు 50 ఏళ్ళు పై బడిన వారికి ఆర్థికంగా ఆదుకుంటామని ఆ ఊసే లేదని, ఇలా ఎన్నెన్నో పథకాలు చెప్పి ఒకటి కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు అనేక పథకాలు అమలు చేసి నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాల్లో వేశారని గుర్తు చేసుకున్నారు. మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, పెనుగొండ నియోజకవర్గం పరిశీలకురాలు మధుమతి రెడ్డి, మాజీ మహిళా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని బైపాస్ రోడ్డు లో ఓ టీవీ ఛానల్ అధినేత మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.



ప్రసంగిస్తున్న వైసిపి ఇన్చార్జ్ దీపిక

# అక్రమార్కులతో బేరాలు..అక్రమాలకు ద్వారాలు..!

- ❖ కాసులు సమర్పించుకుంటే చాలు..కాని భూములు సమర్పయామి
- ❖ ప్రభుత్వ సడలింపును సొమ్ము చేసుకుంటున్న అధికారులు
- ❖ 9.11 ఎకరాల ప్రభుత్వ బంజరును 22ఎలో చూపించే యత్నాలు
- ❖ రూ.9 కోట్ల భూమిపై నేడు గుంతకల్లు ఆర్డీవో కోర్టులో విచారణ
- ❖ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వినియోగిస్తే మేలంటున్న స్థానికులు



67వ జాతీయ రహదారి పక్కన రూ. 9 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి



అన్యాక్రాంతం కాకుండా 2016లోనే గుడిసెలు వేసిన ఎస్సీలు

యాడికి(తాడిపత్రి), ఏప్రెల్7, ప్రభాతవార్త

ప్రభుత్వం ఓ వైపు భూ దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నా..క్షేత్రస్థాయి అధికారులు మాత్రం అవినీతికి అలవాటు పడి అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వారే కళ్లెదుటే అక్రమాలు కనిపిస్తున్నా కట్టుతప్పి వ్యవహరిస్తున్నారు. పట్టా భూములను కొని వాటి పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను కూడా కలిపేసుకునేలా పావులు కదిపిన వారికి అధికారులు పరోక్షంగా సహరిస్తున్నారు. 22ఏ లో ఉన్న పట్టా భూములను సడలించమని ప్రభుత్వం ఇచ్చిన వెసలు బాటును ప్రభుత్వ బంజరు భూమికి అన్వయించేలా కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

అక్రమార్కులు కాసులు సమర్పించుకుంటే చాలు కాని భూములను కూడా అధికారులు సమర్పిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. 67వ జాతీయ రహదారి పక్కన సుమారు రూ. 9 కోట్ల విలువైన 9.11 ఎకరాల ప్రభుత్వ బంజరును అన్యాక్రాంతం చేసేందుకు కొందరు అధికారులు పావులు కదుపుతున్నట్లు సమాచారం. 2016 నుంచి ఎమ్మార్పీఎస్ నాయకుల అడ్డగింతతో చేతులు మారని భూమిని అడ్డదారిలో పొందిన వారికి అప్పగించేలా ఓ రెవెన్యూ అధికారి కీలక భూమిక పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## సర్వే నంబరు 158 అంటే చాలు..!

రాయలచెరువు-వేములపాడు మధ్యన జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆదర్శ పాఠశాల సమీపంలోని సర్వే నం.158 అంటే చాలు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలతో పాటు స్థిరాస్తి వ్యాపారులకు, స్థానికులకు సుపరిచితమే. ఆర్ఎస్ఆర్‌లో బంజరుగా పేర్కొన్న ఈ సర్వే నంబరులోని 9.11 ఎకరాలు 1933లో వేములపాడుకు చెందిన మోదీన్ సాబ్‌కు అసైన్ పట్టా ఇచ్చారు. పలువురి చేతులు మారుతూ వచ్చిన ఈ భూమిని 2008 డిసెంబరులో కల్లూరు, పామిడి, పులివెందులకు చెందిన నలుగురు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాసులకు కక్కుర్తి పడిన అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే నం.158 అనేది ప్రభుత్వ బంజరు అని తెలిసి కూడా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయడం, ఆన్‌లైన్‌లో నమోదు చేయడం చకచకా జరిగిపోయాయి. ఆ తర్వాత రిజిస్ట్రేషన్‌లకు అడ్డంకులు ఏర్పడటంతో 2011లో కొనుగోలుదారులు హైకోర్టును ఆశ్రయించారు. సదరు భూమిని విక్రయించడానికి జరుగుతున్న ప్రయత్నాలను 2016లో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డుకున్నారు. ప్రభుత్వానికైనా చెందాలి..లేదంటే పేదలకైనా పంచాలి అనే నినాదంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎస్సీలు తాత్కాలిక గుడిసెలు వేశారు. దీనిపై పట్టాదారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, సూరి తదితరులపై కేసు (42-2016) కూడా నమోదుచేశారు. మండల,జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులను ప్రతివాదులుగా చేరుస్తూ పట్టాదారులు హైకోర్టులో రిట్ పిటిషన్ కూడా వేశారు. సదరు భూమి ప్రభుత్వ బంజరు కావడంతో అందులో జరిగిన రిజిస్ట్రేషన్‌ను, మంజూరు చేసిన పట్టాదారు, టైటిల్ డీడ్‌లను రద్దు చేయాలని 2016లో అప్పటి తహసీల్దార్ కుమారస్వామి జిల్లా రెవెన్యూ అధికారులకు సిఫార్సు చేస్తూ, రిట్ పిటిషన్‌ను కొట్టి వేయాలని హైకోర్టుకు కూడా విన్నవించారు. అప్పటి నుంచి సదరు భూమి నిద్రావస్థలో ఉండిపోయింది.

## 22ఏ సడలింపు, అధికారుల అండతో మళ్లీ రెక్కలు..

ప్రభుత్వం 22ఏ జాబితాలో పొరపాటున చేరిన రైతుల భూములకు సడలింపు ఇవ్వడంతో ఇదే అదనుగా భావించి ఇటు కొనుగోలు దారులు, అటు అధికారులు కుమ్మక్కై సర్వే నం. 158 లోని 9.11 ఎకరాలను సొమ్ము చేసుకునేందుకు పూనుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఓ సర్వే ఉద్యోగి కొంత సొమ్ము తీసుకొని తనపై అధికారిని కూడా ఒప్పించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

జాతీయ రహదారి పక్కనే ఉండటం, ఆదర్శ పాఠశాల, సుభదం ఫార్మ్‌ల్యాండ్, జగనన్న ఇళ్ల స్థలాలు చుట్టూ ఉండటంతో ఈ భూమి విలువ ప్రస్తుతం రూ. కోట్లకు చేరుకుంది. రోడ్డు బిట్టు కావడంతో ఇక్కడ సెంటు స్థలం ధర కనీసం రూ.1 లక్ష పలుకుతోంది. ఆ లెక్కన 9.11 ఎకరాల స్థలం విలువ రూ. 9 కోట్లకు చేరుకుంది. దీంతో ఈ భూమికి సంబంధించిన వ్యక్తులు, కొందరు అధికారుల ఆశలకు రెక్కలు వచ్చాయి. నిషేధిత భూముల జాబితాలో ఉన్న ఈ భూమిని ప్రభుత్వ వెసలుబాటుతో సొమ్ము చేసుకోవాలని, దీనికి ఉన్న అడ్డంకులు తొలగించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా కింది స్థాయిలో కొనుగోలుదారులకు అనుకూలంగా నివేదిక కూడా రూపొందించినట్లు చర్చ నడుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య ఇటీవల పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ నెల 8వ తేదీ ఆర్డీవో కోర్టులో విచారణ జరగనుంది.

## ప్రభుత్వ కళాశాలకు కేటాయిస్తే మేలు..!

ప్రభుత్వ బంజరు భూమి కావడం, జాతీయ రహదారికి పక్కనే ఉండటం, ఆదర్శ ఉన్నత పాఠశాలకు సమీపంలో ఉండటం వంటి అనుకూల అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కేటాయిస్తే బాగుంటుందనే అభిప్రాయ సర్వత్రా వ్యక్తమవుతోంది. రెండు రోజుల కిందట యాడికి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవశ్యకతను ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకొని పోవడం, అందుకు సభాముఖంగా సీఎం ఆమోదముద్ర వేయడం తెలిసిందే.

భవిష్యత్తులో మంజూరయ్యే కళాశాలకు మండలంలో ఎకరాల్లో ప్రభుత్వ భూమి మరెక్కడా లేదు. ఇక్కడ కళాశాల నిర్మిస్తే జాతీయ రహదారిలోనే వరుసగా ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల, కేజీబీవీలు ఉంటాయనే అభిప్రాయం వినిపిస్తోంది. 9 ఎకరాల విశాలమైన స్థలాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు భవిష్యత్తులో రానున్న మరిన్ని విద్యాసంస్థలకు గాని, ప్రభుత్వ అవసరాలకు గాని వినియోగిస్తే మేలనే చర్చ సర్వత్రా నడుస్తోంది. ఆ దిశగా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పండమేరు వంకపై కాజ్ వే నిర్మాణానికి శ్రీకారం

- ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో నిధులు మంజూరు
- ఏబిఎన్ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడిని ఖండించిన సునీత
- పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- వైసీపీ దుర్మార్గాలకు హద్దే లేదా అంటూ ఆగ్రహం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రాప్తాడు నుంచి చిన్మయనగర్, జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వచ్చే మార్గంలో, లోలెవెల్ కాజ్ వే నిర్మాణానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీకారం చుట్టారు. మంగళవారం పండమేరు వంకపై లో లెవల్ కాజ్ వే నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. రాప్తాడు మండల కేంద్రం నుంచి చిన్మయ నగర్, జేఎన్టీయు రహదారిలో ఉన్న పండమేరు వాగుపై సరైన దారి లేక రాప్తాడు మండల ప్రజలతో పాటు హిందూపురం, పెనుకొండ ప్రాంతాల నుంచి జేఎన్టీయూకు వచ్చే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడేవారు. వర్షాకాలం వచ్చిందంటే.. ఈ మార్గంలో ప్రయాణాలు నిలిచిపోయేవి. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే పరిటాల సునీత ఇక్కడ కాజ్ వే నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పండమేరు వంక పై కాజ్ వే నిర్మాణం కోసం 4కోట్ల రూపాయల నిధులు అవసరం కాగా ప్రస్తుతం జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి మంజూరైన రూ.2కోట్ల నిధులతో కాజ్ వే నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. చాలా రోజులుగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుండటంపై అంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ పండమేరు వంక మీదుగా వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడేవారని.. ఇక అలాంటి పరిస్థితి ఉండబోదన్నారు. నిర్ణీత గడువులోగానే ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని చెప్పారు.

## పత్రికా కార్యాలయాలపై దాడి చేస్తారా : ఎమ్మెల్యే సునీత ఆగ్రహం..

అమరావతి కుట్రలను ఆధారాలతో ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక దాడులకు తెగబడుతారా అంటూ వైసీపీ నాయకులపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేసిన ఘటన మీద ఆమె తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఒక పార్టీ కుట్రలు చేస్తుంటే.. దానిని నిర్భయంగా నిలదీస్తే.. వైసీపీ నాయకులు దాడులు చేసేందుకు వచ్చారన్నారు. ఇది కచ్చితంగా పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఆంధ్రజ్యోతి కార్యాలయంపై గూండాల తరహాలో దాడులు చేయడం చూస్తుంటే.. వారి మనస్తత్వం గురించి తెలుస్తోందన్నారు. ఇందులో ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఉండటం సిగ్గుపడాల్సిన అంశం అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌తో పాటు అనేక మీడియా సంస్థలపై వైసీపీ వేధింపులకు పాల్పడిందని గుర్తు చేశారు. ఏబీఎన్ ఎండీ వేమూరి రాధాకృష్ణ ఇలాంటి వాటికి భయపడే వ్యక్తి కాదని.. గతంలో ఇలాంటి వ్యవహారాలు చాలా చూశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి తావులేదని.. దాడికి పాల్పడిన వారిపై హైదరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి విషయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరును ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని.. ఆయన ఇలాంటి కుట్రలు ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు.

# చెన్నారెడ్డి హయాంలో చాగల్లు, పెండేకల్లు ప్రాజెక్టులను నేనే కట్టిచ్చా

- సీఎం చంద్రబాబుతో జెసి దివాకర్ రెడ్డి - మిగిలిన 30 శాతం పనులను పూర్తిచేయాలని అడిగిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి - సీఎం ప్రసంగంలో నిధులు కేటాయింపు పై స్పష్టత కరువు



సీఎం చంద్రబాబుతో ముచ్చటిస్తున్న జెసి దివాకర్ రెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త బ్యూరో)

తాడపత్రి నియోజకవర్గం యాడికి మండల కేంద్రంకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా హెలిపాడ్ వద్ద సీఎం చంద్రబాబు, మాజీమంత్రి జేసీ దివాకర్ రెడ్డి మధ్య ఆసక్తికర సంభాషణ చోటుచేసుకున్నట్లు సమాచారం. 87 ఏళ్ల వయస్సులో ఇక్కడికి ఎందుకు వచ్చావు ? ఆరోగ్యం ఎలా ఉంది అంటూ సీఎం చంద్రబాబు మాజీ మంత్రి జేసి దివాకర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. ఆరోగ్యం బాగుందని చెబు తూనే తాడపత్రి నియోజకవర్గంలో యాడికి కాల్వ వ్యవస్థలో భాగంగా చాగల్లు, పెండేకల్లు ప్రాజెక్టులను సీఎంగా మర్రి చెన్నారెడ్డి ఉన్నప్పుడు నేనే కట్టి ంచానని, వీటికి సంబంధించి మిగిలిపోయిన పనులను మీరు పూర్తి చేయాలని మాజీ మంత్రి జేసి దివాకర్ రెడ్డి సీఎం ప్రత్యేకంగా కోరగా తగిన చర్యలు తీసుకుంటారని సీఎం చెప్పినట్లు తెలియ వచ్చింది. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు జెసి పవన్ రెడ్డి, ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి లతో కలిసి మాజీ మంత్రి జే .సి .దివాకర్ రెడ్డి సీఎంతో భేటీ అయ్యారు.. కాగా యాడికి లోని ప్రజా వేదిక సభలో తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ యాడికి కాలవ వ్యవస్థలో భాగంగా యాడికి కాలవ, చాగల్లు, పెండేకల్లు రిజర్వాయర్ల పరిధిలో 30 శాతం పనులు చేయాల్సినవి ఉన్నాయని, వాటికి నిధులు ఇచ్చి ఆదుకోవాలని ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మా పెద్దనాన్న దివాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు యాడికి కాల్వ పనులు, చాగల్లు, పెండేకల్లు,



మిగతా 3లో...

02ATP07_02ATP07.qxd 08-04-2026 AM 12:58 Page 1



## జీవో నంబర్ 60ను వెంటనే రద్దు చేయాలి

### -ఎంపీడీవోకు విన్నవించిన పంచాయతీల అభివృద్ధి అధికారులు

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీల అభివృద్ధి అధికారులు

ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 60ను వెంటనే రద్దుచేసి ఇదివరకు ఉన్న జీవో నంబర్ 91 ప్రకారం పే స్కేల్ కొనసాగించాలని పంచాయతీ పరిపాలన అధికారులు కోరారు. మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌ను కలిసిన పంచాయతీ పరిపాలన అధికారులు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిపాలన అధికారులు మాట్లాడుతూ జీవో నంబర్ 91 ప్రకారం రాష్ట్రంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులకు రీ కాటగరేషన్ ద్వారా 3 గ్రేడ్లు కల్పిస్తూ వేతన శ్రేణులను నిర్ణయించారన్నారు. తద్వారా రాష్ట్రంలో ఉన్న అందరు పంచాయతీ పరిపాలన అధికారులు (పీడీవో) హర్షం వ్యక్తం చేశారన్నారు. అయితే గ్రేడ్-3 పీడీవోలకు 28,220-89,720గా ఉన్న పే స్కేలును 06-04-2026న జారీ చేసిన జీవో నంబర్ 60 ద్వారా 25,220-80,910గా కుదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ మార్పువల్ల రాష్ట్రంలో ఉన్న దాదాపు 6,166 మంది పీడీవోలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో ఎంఎస్ నంబర్ 60ను రద్దుచేసి పాత జీవో ఎంఎస్ నంబర్ 91ను అమలుపర్చాలని విన్నవించారు.

## పిల్లల్లో ఆటిజం లక్షణాలను నైపుణ్య శిక్షణ ద్వారా సరిదిద్దవచ్చు

### -ఆశ డే కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఆశ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్

పిల్లల్లో ఆటిజం లక్షణాలను నైపుణ్య శిక్షణ ద్వారా సరిదిద్దవచ్చని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం ఆశ డే కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ పావని అధ్యక్షతన జరుగగా ఆయన పాల్గొన్నారు. ప్రపంచ ఆటిజం డే సందర్భంగా పిల్లల్లో కనిపించే ఆటిజం లక్షణాలు గురించి అవగాహన కల్పించారు. ఎదుటి వారితో చూపు కలపకపోడం, ఇతరులకు దూరంగా గడపటం, తన అవసరాలను చెప్పలేకపోవటం, ఆడుకునే సమయంలో పదే పదే ఒకే పనిని చేస్తూ ఉండిపోవటం, పరిసరాలను పట్టించుకోకపోవటం, శబ్దాలు, వెలుతురును అతిగా స్పందించటం లాంటివి ఆటిజం లక్షణాలన్నారు. గర్భధారణ సమయంలో ఆరోగ్యకమైన ఆహారం తీసుకోవడంతోపాటు ఒత్తిడిని తగ్గించుకోవడానికి వ్యాయామాలు వంటి చేయాలని, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండటం ద్వారా పిల్లల్లో ఆటిజం లక్షణాలను ఆరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఆ వ్యాఖ్యలు అత్యంత దారుణం, జుగుప్సాకరం..!

### -మహిళలపై అవమానకర రాతలపై ఛానల్ ఎండీ క్షమాపణ చెప్పాలి -ఛానల్‌పై కేసు నమోదు చేసి ఎండీను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి -మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి -ఇలాంటి వ్యక్తులు జర్నలిజానికి మాయని మచ్చగా నిలుస్తారని ఆగ్రహం -మావిగన్‌కు వస్తున్న ఆధరణ చూసే డైవర్షన్ పాలిటిక్స్ అని ఆరోపణ

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరారెడ్డి

వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై ఒక తెలుగు టీవీ ఛానల్‌లో ఆ ఛానల్ ఎండీ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం, జుగుప్సాకరమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆయనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మహిళలపై అవమానకరంగా రాసిన వ్యాసాలు అత్యంత బాధాకరమని ఆయన వెంటనే ప్రజల ముందుకు వచ్చి క్షమాపణలు చెప్పాలని లేకుంటే ఆయనపై పోలీసులు కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ మహిళలపట్ల సదరు ఛానల్‌లో జరిగిన ప్రసారాలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా సదరు ఛానల్‌లో ప్రసారమైన రాతలు జర్నలిజం విలువలను పూర్తిగా దిగజార్చారని మండిపడ్డారు. మీడియాకు ప్రజలకు నిజాలు చెప్పే బాధ్యత వహించాల్సిన సమయంలో కొందరు వ్యక్తిగత ద్వేషాలతో రాజకీయ ప్రయోజనాల కోసం ఇలా దిగజారి ప్రవర్తించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సదరు ఛానల్ ఎండీ కుటుంబంపై చేస్తే సహిస్తారా అంటూ ప్రశ్నించారు. మహిళలను అవమానించే రాతలు రాసిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు పెట్టి అరెస్టు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠిన చర్యలు అవసరమన్నారు. జగన్ చేసిన మావిగన్ ప్రతిపాదనకు ప్రజల్లో విపరీతమైన ఆదరణ లభిస్తుండటంతో తట్టుకోలేక కొందరు మీడియా వర్గాలు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు అసత్యాలు, అసభ్యకర కథనాలను ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని వ్యాఖ్యానించారు. మహిళల గౌరవం సమాజానికి ప్రతిబింబమని అలాంటి గౌరవాన్ని కించపరిచే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోబన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత, గౌరవ ం కోసం వైఎస్సార్‌సీపీ పోరాట చేస్తుందని స్పష్టం చేశారు. ఇలాంటి అసభ్యకర రాతలను ఖండిస్తూ మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని, సమాజంలో మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యతని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మరొకసారి స్పష్టం చేశారు.

## లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా మండల పూజ

### -స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహణ

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి మూల విరాట్

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల లక్ష్మి వెంకటేశ్వర స్వామి సహిత పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం ఛైత్ర శుద్ధ పంచమి మంగళవారం మండల పూజా కార్యక్రమంలో వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ఆలయంలో లక్ష్మి వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన 40 రోజులు అయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సాయిక్రిష్ణ ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరించి పూజలు, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ప్రతాప్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సిఎంకు వినతి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ముఖ్యమంత్రికి వినతిపత్రం అంద చేస్తున్న దృశ్యం

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం బి-2841 రాష్ట్ర సభ్యుడు పావురాల శీనయ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జలధార కార్యక్రమంలో భాగంగా యాడికిలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారు. సమాన పనికి సమాన వేతనం, సంస్థలో విలీనం, ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం వినతిపత్రం అందచేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి-2841 గుత్తి డివిజన్ కన్వీనర్ కె.నజీర్అహ్మద్, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## వందేళ్ల భూ సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి పయ్యావుల కేశవ్

### -మూలగిరిపల్లి రైతులకు నూతన పట్టాదారుల పాసుపుస్తకాల పంపిణీ -మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ రైతులు





మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల పంచాయతీలోగల మూలగిరిపల్లి గ్రామంలో వందేళ్లుగా కొనసాగుతున్న భూ సమస్యకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిష్కారం చూపారు. మంగళవారం జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లోగల తన క్యాంపు కార్యాలయంలో ఆయన గ్రామానికి చెందిన పలువురు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. మూలగిరిపల్లి గ్రామ రైతులు వంశపారంపర్యంగా పూర్వీకుల భూములను వందేళ్లుగా సాగు చేసుకొంటుండగా పట్టాదారు పాసుపుస్తకాలు లేక, అన్‌లైన్‌లో వివరాలు నమోదుకాక ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈక్రమంలో సమస్యను పరిష్కరించాలని రైతులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి ఇదివరకు విన్నవించారు. దీంతో ఈ విషయమై దృష్టి పెట్టిన మంత్రి సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి భూ సమస్య పరిష్కారం అయ్యేలా చూసి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని ఆదేశించారు. రైతుల సమస్యపై ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షిస్తూ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం వారికి పట్టాదారుల పాసుపుస్తకాలు మంజూరు చేయగా వాటిని పంపిణీ చేశారు. మంత్రి చొరవతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారమై తమకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు అయ్యాయని రైతులు ఉమక్క, జయప్ప, ఈశ్వరయ్య. మల్ల య్య, వెంకటేశులు, బసన్న, మహేష్ తదితరులు మంత్రి పయ్యావుల కేశవ్‌కు శాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఉరవకొండలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటన

### -అన్న క్యాంటిన్, అభివృద్ధి పనులు పరిశీలించనున్న మంత్రి -మధ్యాన్నం నుండి టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రాష్ట ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి ప య్యావుల కేశవ్ బుధవారం ఉరవ కొండ పట్టణంలో పర్యటి ంచనున్నారు. ఈ మేరకు సమాచార పౌర సంబంధాలశాఖ వివరాలు వెల్లడించి ంది. ఉదయం ఉరవకొండకు చేరుకోనున్న మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొ ండలో నూతనంగా నిర్మించిన అన్న క్యాంటిన్ నూతన భవన సముదా యాన్ని పరిశీలించనున్నారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న బడ్జెట్ అవుట్ రీజ్ (2026-27) కార్యక్రమం పరిశీలిస్తారు. అనంతరం నియోజకవర్గంలోని వెలుగు వీవోఏలు 200 మందికి మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆపై పట్టణంలోని చెరువుకట్టపై జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. స్థానిక కణేకల్లు క్రాస్ నుండి నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్డును పరిశీలించనున్న మంత్రి ఆపై మధ్యాన్నం నుండి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించనున్నారు.

## రాకెట్లలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### -అపోహాలకు పోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్న వైద్యాధికారి

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో 'విజ్ఞానానికి అండగా ఉందా -ఆరోగ్యం కోసం కలిసి పనిచేద్దాం' అన్న నినాదంతో ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ మూఢనమ్మకాల జోలికి వెళ్లకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవా లన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక అపోహాలవల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వైద్యుల సలహాలు, సూచనలు మాత్రమే పాటించాలని సూచించారు. ముఖ్యంగా గర్భవతులు ఆరోగ్యాన్ని సంరక్షించు కోవాలని, ప్రసవాలకు ఆసుపత్రుల్లోనే చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు యూనిఫామ్‌ల పంపిణీ

### -హాజరైన ఎంపీడీవో, పీఏసీఎస్ ఛైర్మెన్

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



కార్మికులకు యూనిఫామ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, నైట్ వాచ్‌మెన్లు, అటెండర్లకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమా నికి ఎంపీడీవో, పంచాయతీ ప్రత్యేక అధికారి బి.వి.రవిప్రసాద్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద ముఖ్య అతిథులుగా హాజరైన కార్మికులకు యూనిఫామ్‌లను ప ంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ హుసేన్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కౌకుంట్ల రవి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎం.వరప్రసాద్, మాజీ వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు, పంచాయతీ మేస్త్రీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు రైతులకిచ్చే రాయితీలన్నీ కౌలు రైతులకు అందించాలి

### -తక్కువ వర్షపాతం, దిగుబడి, గిట్టుబాటు ధరలు లేకే ఆత్మహత్యలు -ఎన్నికల సమయంలో తీసుకొస్తామన్న కొత్త కౌలు చట్టం ఏమైందో చెప్పాలి -అన్నదాత సుఖీభవ కింద ఇస్తామన్న రూ.20వేల సాయం నేటికీ అందలేదు -కౌలు రైతులకు పంట రుణాలు, పంటనష్ట, బీమా సౌకర్యాలు సైతం లేవు -ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ -ఉరవకొండలో ప్రారంభమైన ఏపీ కౌలు రైతు సంఘం 3వ జిల్లా మహాసభలు



ఉరవకొండలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రదర్శన

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతలకిచ్చే రాయితీలన్నింటినీ కౌలు రైతులకు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం 3వ జిల్లా మహాసభలు మంగళవారం ఉరవకొండ పట్టణంలోని సీఐటీయు కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షతన ప్రారంభంకాగా ఆయనతోపాటు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప హాజరయ్యారు. మహాసభల్లో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ రైతు అంటే ప్రభుత్వాలు భూమి ఆధారంగానే గుర్తిస్తున్నారుగాని సాగుచేసేటువంటి వారిని రైతులుగా గుర్తించడం లేదన్నారు. భూమి యజమాని చెబితేనే తాము గుర్తిస్తామని ప్రభుత్వం చెబుతోందన్నారు. సాగులోఉన్నటువంటి కౌలు రైతులందరినీ చట్ట ప్రకారం రైతులుగా గుర్తించి రాయితీలన్నింటినీ అందించాలన్నారు. ప్రభుత్వం నుంచి రాయితీలు అందక, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ప్రైవేటు అప్పుల భారం అధికమై కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్నికల సందర్భంలో నూతన కౌలు చట్టం తీసుకొచ్చి కౌలు రైతులను గుర్తిస్తామని అన్నదాత సుఖీభవ కింద 20వేల రూపాయలు అందిస్తామని చెప్పారని అయితే రెండు సంవత్సరాలు కావస్తున్నా చట్టం ఊసే లేకపోతే అన్నదాత సుఖీభవ సాయం కూడా లేదన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు, పంటనష్టం, బీమా సౌకర్యాలు, అన్ని విధాల ప్రభుత్వం ఇచ్చే రాయితీలు లేవన్నారు. నేడు రాష్ట్రంలో ఏ పంటకూ కనీస మద్దతు ధర అమలు కావడంలేదని మొక్కజొన్న, పత్తి, పప్పుశెనగ తదితర పంటలకు మద్దతు ధరలు తక్కువగా ఉన్నాయని వాటి కంటే తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులు కొనగోలు చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్‌కు అనుగుణంగా మద్దతు ధరలు ప్రకటించి కొనగోలు కేంద్రాలు పెట్టి పంటలు కొనగోలు చేయాలి. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి అవసరమైతే బోనస్ అందించి పంటలను కొనగోలు చేయాలన్నారు. రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని నేడు పండిన అరటి, దానిమ్మ, చీని తదితర పంటలకు మార్కెటింగ్ సౌకర్యం లేక అనేక సందర్భాల్లో రైతులకు పంటలను రోడ్డున పడేస్తున్నారన్నారు. కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెల్లబుచ్చకుండా చిత్తశుద్ధితో పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. నరేంద్ర మోదీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు తోడు 2025 విద్యుత్ సవరణ చట్టం, విత్తన చట్టం, వీబీ జీరామ్ జీ బిల్లులు రద్దు చేయాలని లేకుంటే ఈ చట్టాలు రైతులు, కౌలు రైతుల మెడకు ఉరి తాళ్లుగా మారుతాయన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కౌలు రైతులు ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. ఎంతో కాలం నుండి దేవాలయాల భూములు సాగు చేస్తున్నటువంటి కౌలు రైతులకు ఆ భూములు వారికే చెందేలా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా భూములు కొనగోలు చేసి అందించాలన్నారు. లక్షలాది రూపాయలు ప్రైవేటు అప్పులు తీసుకొని పంటలు సాగు చేస్తే సరైన దిగుబడిరాక వచ్చిన పంటను అమ్ముకోలేక ఇటీవలి కాలంలో యువ రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించాలని, రుణ విమోచన చట్టం తీసుకొచ్చి రుణమాఫీలు అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులను పాత పద్దతిలోనే 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం అందించాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభానికి ముందు స్థానిక గవిమఠ సంస్థానం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా తహాశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల రంగయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.హెచ్.రాయుడు, ఉపాధ్యక్షుడు ఎన్.మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దముష్టూరు వెంకటేష్, పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి జి.విరుపాక్షి, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు శీనప్ప, మురళి, ఎర్రమ్మ, సుంకమ్మ, పొట్టిపాటు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు

శింగనమల ఏప్రిల్ 07 ప్రభాతవార్త

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తరిమెల పి హెచ్.సి నందు వైద్యాధికారి శంకర్ నాయక్ మరియు డా.తేజస్వినిల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజ్ఞానానికి అండగా నిలుద్దాం ఆరోగ్యం కోసం కలసి పనిచేద్దాం అనే ప్రధాన అంశాన్ని ఈ సంవత్సరపు ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలిపారు. అనంతరం గ్రామం నందు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సీజన్ లో తీవ్రమైన ఎండ వేడిమి కారణంగా వడ దెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఓఅంాఎస్ ద్రావణం యొక్క ఉపయోగాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోపి.హెచ్.ఎన్ గ్రేస్ లత, యంపిహెచ్ఈఓ చంద్రశేఖర రెడ్డి, పర్యవేక్షకురాలు నాగమ్మ , హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలు (పురుష మరియు స్త్రీలు), ఏఎన్ఎంలు మరియు మండలంలోని ఆశా వర్కర్లు అందరూ పాల్గొన్నారు.

## ఆర్డీఎస్ఎస్ పనులు 100 శాతం పూర్తి చేయాలి పీఎం సూర్య ఘర్ మీద క్యాంపెయిన్ చేపట్టాలి ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 07 ప్రభాతవార్త

జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పథకం పనులు 100 శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఏపీఎస్పిడిసిఎల్ కార్యాలయంలో విద్యుత్ శాఖలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాల పురోగతి, సానుకూల ప్రజా అవగాహనపై విద్యుత్ శాఖ సమీక్షా సమావేశాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఇందులోభాగంగా ఆర్డీఎస్ఎస్ పథకం, వేసవిలో విద్యుత్ సరఫరా, కొత్త వ్యవసాయ సర్వీసులు, సమస్యలు, పీఎం సూర్య ఘర్, తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 11 కెవి ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం 329 ఫీడర్ల పరిధిలో 746 గ్రామాలను కవర్ చేస్తూ పనులు చేపట్టగా, ఇందులో 110 ఫీడర్ల పరిధిలో పనులు పూర్తి చేయగా, మరో 129 ఫీడర్ల పరిధిలో పనులు మొదలు పెట్టాల్సి ఉండగా, మరో 90 ఫీడర్ల పనులు జరుగుతున్నాయని, పీఎం సూర్య ఘర్ మీద క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. సూర్య ఘర్ కింద మొత్తం 12,268 సర్వీసులు రిజిస్టర్ చేసుకోగా, అందులో 3,064 సింక్రనైజ్డ్ కాగా, 2,721 మందికి సబ్సిడీ అందించడం జరగగా, ఈ కార్యక్రమం కింద ఎప్పటికప్పుడు గట్టిగా మానిటర్ చేయాలని ఆదేశించారు. తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోతే పారే నీళ్లలోనే గేట్ పెట్టాం.. పంటలు కాపాడామన్నారు. ఒకే సీజన్ లో టెండర్లు పిలిచామని, గేట్లు

## సమస్యలను పరిష్కరించాలంటూ జాయింట్ కలెక్టర్‌కు వినతి

తనకల్లు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆంజనేయులు

సమస్యలను పరిష్కరించాలంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆంజనే యులు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తనకల్లు మండలం కోటపల్లి గ్రామ పంచాయతీలోని మరాల పల్లి సమీపంలో కర్ణాటక ప్రాం తానికి చెందిన ఓ వ్యక్తి కార్ల కంపెనీ ఏర్పాటు చేస్తామని పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వాన్ని ప్రజలను బ్యాంకులను నమ్మించి మోసం చేశారని, ఈ కంపెనీ ఏర్పాటు ద్వారా వంద మందికి ప్రత్యక్షంగా, వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి చూపుతానని ప్రకటనలు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి తమ గ్రామం వద్ద ఉన్న 300 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు కంపెనీకి అప్పగించిందని, ప్రభుత్వ భూములను అప్పగించి ఇప్పటికీ 10 సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు కంపెనీ పనులు పూర్తి కాలేదన్నారు. ఈ విషయంపై తమరు స్పందించి వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త అల్తాఫ్‌బాష, కాంగ్రెస్ నాయకులు శంకర్ పాల్గొన్నారు.

## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి - ఎస్ఐ దిలీప్

తనకల్లు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ దిలీప్

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ దిలీప్ పేర్కొన్నారు. మండలంలోని బిటి క్రాస్ సమీపంలో మంగళవారం ఎస్ఐ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ ద్విచక్రవా హనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాల న్నారు. అలాగే రికార్డులను తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఆటోల్లో ఓవర్ లోడుతో ప్రయాణీకులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహ నాలు నడపరాదన్నారు. వాహనదారులు ఇంటిలో తమను నమ్ముకున్న వారిని గుర్తుకుంటూ గమ్యాన్ని చేరేవరకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది నారాయణస్వామి. ధన, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన పేరం స్వర్ణలత

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



: వైసిపి కార్యకర్త హరీష్‌రెడ్డిని పరామర్శిస్తున్న పేరం స్వర్ణలత

తాడిపత్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్త హరీష్‌రెడ్డిని మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలత పరామర్శించారు. యాడికి మండలం కమలపాడు పంచాయతీకి చెందిన హరీష్‌రెడ్డి పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పేరం స్వర్ణలత ఆసుపత్రికి చేరుకుని హరీష్‌రెడ్డిని పరామర్శించారు.

## కేబుల్‌వైరు చోరీ

పుట్లూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



బుల్ వైరు చోరీ అయిన దృశ్యం

పుట్లూరు మండలం చింతకుంట గ్రామంలో నాయనపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే రైతు మోటర్ కేబుల్‌వైరును గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం సాయంత్రం చోరీకి పాల్పడ్డారు. పుట్లూరు మండలంలో తరుచూ కేబుల్ వైర్ల చోరీలు జరుగుతూనే వున్నాయి. అసలే వేసవికా లం కావడంతో మోటర్లకు ఏర్పాటు చేసిన కేబుల్‌వైరు చోరీలకు గురవుతుండడంతో పంటలకు నీరు పెట్టేందుకు తీవ్ర ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే దుండగులు కేబుల్‌వైరు చోరీలకు పాల్పడుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక నిఘా వుంచి కేబుల్‌వైరు చోరీలు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## కోనవీరాంజనేయస్వామికి ఆకుపూజలు

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



తాడిపత్రి మండలంలోని ఆలూరుకోనలో వెలసిన కోన వీరా ంజనేయస్వామి ఆల యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా రంగనాథస్వామి, షిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

అమడగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

అమడగూరు పరిధిలోని గణపతి డాబా కూడలి వద్ద మంగళవారం ఎస్ఐ గోపాల కృష్ణ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ కర్ణాటక సరిహద్దుల్లోని వాహనాలకు తప్పకుండ ఆర్‌సిలు, లైసెన్స్‌లు ఉండాలన్నారు. అలాగే హెల్మెట్ ధరించాలన్నారు. కర్ణాటక మద్యం సరఫరా లాంటివి జరగకూడదన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు లేకుంటే జరిమానాలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరి

శింగనమల ఏప్రిల్ 07 ప్రభాతవార్త మండల కేంద్రంలోని నత్తి పకీరప్ప గారి వెంకటరమణ చెందిన చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8 గంటలకు గ్రామ సమీపంలోని కొల్లాపురమ్మ ఆలయం వద్ద (మాజీ సర్పంచ్ కాయల ప్రకాష్ యాదవ్ తోట ప్రక్కన) తన ద్విచక్ర వాహనంతిశి 39బీవి1517 అను నెంబర్ గల యూనికాన్ ను నిలిపి బహిర్భూమికి వెళ్లి వచ్చే లోపల తన ద్విచక్ర వాహనం కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

పెడుతున్నామని, 3 నెలల్లో 33 గేట్లను దేశంలో ఎవరూ పెట్టలేదని, ఇప్పటికే డ్యాంకి 18 గేట్లు పెట్టామని, మిగిలినవి నెల రోజుల్లో పెడతామన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఈఈలు రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, పద్మనాభ పిళ్ళై, శ్రీకాంత్ రెడ్డి, రవిశంకర్, ఏడిలు, జేఈలు, ఏఈలు, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అదాని పవర్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

03ATP07_03ATP07.qxd 08-04-2026 AM 12:22 Page 1



# పల్లెబాట పట్టనున్న అధికారులు

## - ముగిసిన సర్పంచుల పదవీకాలం - గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

పామిడి, ఏప్రిల్ 07 ప్రభాతవార్త

గ్రామీణ అధికార వ్యవస్థను పర్యవేక్షణతో ముందుకు సాగిస్తుస్తు అధికారులంతా ఇప్పటినుండి పల్లెబాట పట్టనున్నారు. మండలంలో గ్రామపంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగియటంతో ప్రజాప్రతినిధుల పాలనకు తెరపడి అధికారుల పాలన ప్రారంభమైనట్లైంది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీలకు అత్యదిక శాతం ఆపార్టీ మద్దతుదారులే సర్పంచులుగా ఎన్నికవ్వటం తదనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం ద్వార సర్పంచులుగా ఉన్నటువంటి వైసీపీ మద్దతుదారులకు కూటమి పార్టీల శ్రేణులకు గ్రామాల్లో చిన్న చిన్న మనస్పర్ధలు ఏర్పడి అభివృద్ధి పనులకు ఆటంకం కలగటంతో ప్రజాప్రతినిధులు చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవటం ఫలితంగా వారికి ఇబ్బందులు తలెత్తినట్లు సమాచారం. ఇక సచివాలయ వ్యవస్థ ఉన్నప్పటికీ ఉద్యోగుల కొరత కొంతమేర వేధించినప్పటికీ ఉన్నటువంటి ఉద్యోగులు విధులకు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ సర్వేల పేరుతో అభివృద్ధి వైపు దృష్టిని కేంద్రీకరించపోయారన్నది పలువురి వాధన. ప్రస్తుత తరుణంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియామకమైన అధికారుల పాలనలో గ్రామీణాభివృద్ధి వేగవంతం అవుంతుందని పలువురు వాఖ్యా నిస్తున్నారు. గజరాంపల్లి, నీలూరు గ్రామపంచాయతీలకు తహశీల్దార్ షర్మిల, పామిడి, దేవరలపల్లి గ్రామపంచాయతీకు ఎంపీడీఓ తేజోష్ణ, ఎద్దులపల్లి, జి.కొట్టాల, పాళ్యం గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, ఎదురూరు, రామరాజుపల్లి, కట్టకిందపల్లి గ్రామపంచాయతీకు డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ, అనుంపల్లి, ఖాదర్‌పేట గ్రామపంచాయతీలకు ఎంఈఓ జయానాయక్, రామగిరి, కత్రిమల గ్రామపంచాయతీలకు ఎంఈఓ-2 సత్యనారాయణ, రామగిరి ఎగువతండా, పాళ్యంతండా, దిబ్బసానిపల్లి గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ (ఎస్‌జీడబ్ల్యూ) రంగనాయకులు, సోరకాయలపేట, కండ్లపల్లి గ్రామపంచాయతీలకు వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, వంకరాజుకాల్వ గ్రామపంచాయతీకి పశువైద్యాధికారిణి డాక్టర్ ఉషాకిరణ్ ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని అధికారవర్గాలు వెల్లడించాయి.

# రథోత్సవంలో గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్డీవో, డిఎస్పి, ఆలయ ప్రధాన అర్చకులు,

కదిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ఆర్డీవో వివిఎస్ శర్మ, డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి చేతుల మీదుగా మంగళవారం ఆలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆర్డీవో డిఎస్పీలు మాట్లాడుతూ..లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాది 15 రోజులపాటు అంగరంగ వైభవంగా కదిరిలో నిర్వహిస్తామన్నారు. అయితే ఈ ఏడాది దురదృష్టం రథోత్సవం నాడు ఏడు మంది భక్తులు గాయపడ్డారన్నారు. అందులో గాయపడిన వారిని అనంతపురము సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరామర్శించి బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసనిచ్చారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇచ్చిన మాట ప్రకారం గాయపడిన వారిలో విజయ శేఖర్ కుటుంబానికి రూ 500000/, కొండయ్య, అనిల్ కుమార్, చల్ల సతీష్, సి వెంకటేష్, రామాంజనేయులు, వై ఆంజనేయులు, గంగరాజు కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని పచ్చిపులుసు సురేష్ (సూరి) ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, న్యాయవాది సుబ్బరాజు, గుప్తా, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలపై జరిగే నేరాల నియంత్రణకు శ్రీకారం

## జీరో టాలరెన్స్ విధానం అమలు చేయండి - జిల్లా ఎస్పీ పి. జగదీష్



మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జిల్లాలో మహిళలపై జరుగుతున్న నేరాల (క్రైం అగనెస్ట్ ఉమెన్) ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రాధాన్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రతను అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణిస్తూ, అన్ని స్థాయిల్లో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. మహిళలపై వేధింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలన్నారు. నమోదైన కేసులను వేగంగా విచారణ చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలన్నారు.

శక్తి టీమ్స్" కార్యకలాపాలను విస్తరించి, పబ్లిక్ ప్రదేశాలు, విద్యాసంస్థలు, కార్యాలయాల వద్ద గస్తీ పెంచాలన్నారు. మహిళల కోసం 24/7 హెల్ప్ లైన్ సేవలను బలోపేతం చేసి, వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించాలన్నారు. సోషల్ మీడియా ఆన్‌లైన్ వేధింపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మహిళల హక్కులు భద్రతపై చైతన్యం కల్పించాలన్నారు. పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, అవసరమైతే బైండోవర్ చర్యలు చేపట్టాలన్నారు.

# వార్త వరుస కథనాలతో కదిలిన ఆహార అధికార యంత్రాంగం



కల్లూరులో ఎస్.కె.బి మామిడి మండి వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఆహార భద్రతా అధికారులు

గార్లదిన్నె, ఏప్రిల్ 07,ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా కల్లూరులో మామిడి పండ్లను రసాయనాలతో కృత్రిమంగా పండిస్తున్నారనే వరుస వార్త కథనాలు వెలువడడంతో ఆహార భద్రతా అధికార యంత్రాంగం కదిలింది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందనే ఆందోళనల మధ్య అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. ఈ నేపథ్యంలో సహాయ ఆహార నియంత్రణాధికారి, నియమిత అధికారి, ఆహార భద్రతా అధికారుల బృందం కలిసి ఎస్.కె. మామిడి పండ్ల మండిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.

మండి ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన అధికారులు పండ్ల నిల్వ విధానం, పక్వత ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కృత్రిమ పక్వత కోసం నిషేధిత రసాయనాల వినియోగం జరుగుతుందనే అనుమానంతో మామిడి పండ్ల నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను విశ్లేషణ కోసం హైదరాబాద్ నాచారంలోని రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించినట్లు అధికారులు తెలిపారు. ప్రయోగశాల నివేదిక ఆధారంగా మండి యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం 2006 సెక్షన్ 31 కింద లైసెన్స్ పొందాలని నోటీసు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు..

# అకడమిక్ ఆడిట్ బృందం పర్యటన



కళాశాలలో పర్యటిస్తున్న అకడమిక్ ఆడిట్ కమిటీ బృందం సభ్యులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అకడమిక్ ఆడిట్ బృందం రెండు రోజులపాటు పర్యటించింది. కళాశాల విద్యాశాఖ ఏర్పాటు చేయబడిన కేఎస్ఎన్ మహిళా కళాశాలకు చెందిన అధ్యాపక సభ్యులు లక్ష్మీరంగయ్య, సైక్వ పర్వీన్, ఎస్కెపి డిగ్రీ కళాశాలకు చెందిన జమీల బీబి కళాశాలలోని వివిధ విభాగాల పనితీరును సోమ, మంగళవారం పరిశీలించారు. ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని 2005-26 సంవత్సరానికి గాను నిర్వహించారు. సభ్యులు వివిధ విభాగాల్లో నిర్వహించిన కార్యక్రమాలు, పరిశోధన సంబంధించిన విషయాలు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, స్పోర్ట్స్, సాంస్కృతిక, సేవా రంగాలకు సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చివరిగా డ్రామా హాల్లో మంగళవారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు తాము పరిశీలించిన విషయాలు గురించి అధ్యాపకులకు, కళాశాల యజమాన్యానికి తెలియజేశారు. కళాశాల పనితీరు ఎంతో అద్భుతంగా ఉందని, రికార్డ్ నిర్వహణ సమర్ధవంతంగా ఉందని కొనియాడారు. అలాగే బోధనలో సాంకేతికను ఉపయోగించాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులను ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపక బృందం సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు అకాడమిక్ కోఆర్డినేటర్ విష్ణు ప్రకాష్, కోఆర్డినేటర్ జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌డిఓ సూర్యనారాయణ రెడ్డి





తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ సూర్యనారాయణ

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ధర్మవరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సూర్యనారాయణ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించి, అందిన వినతులను సమయానికి పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వినతులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అలాగే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం, సిబ్బంది పనితీరు, ప్రజలతో వ్యవహరించే తీరు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వినతుల పరిష్కారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలనీ, తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలో రికార్డు గది నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, దస్త్రాల భద్రత వంటి అంశాలను కూడా పరిశీలించారు. అన్ని రికార్డులను క్రమబద్ధంగా, సమయానుకూలంగా నవీకరించాలని సూచించారు.

# సహస్ర పండిత మహాయజ్ఞానికి ఆహ్వానిస్తున్న యాజమాన్యాన్ని సన్మానించిన కళాశాల బృందం



కీర్తిరాజును సన్మానిస్తున్న కెజిఐ గుప్తా కళాశాల ట్రస్ట్ బృందం

అగళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేది నుంచి 26వ తేది వరకు బెంగళూరులోని శంకరాచార్య ఆశ్రమం శ్రీసాయి రుక్మిణి మహల్‌లో సహస్ర పండిత మహా యజ్ఞాన్ని న్యూ బాడ్విన్ చైర్మన్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. అందుకోసం అగళి మండలంతో పాటు శిర తాలూకా నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు ఈ యాగానికి తరలి రావాలని అందు కోసం ప్రత్యేక ఆహ్వాన సమావేశాన్ని శ్రేషస్టకంపస్ట్ గోవిందప్ప లే అవుట్ దగ్గర సమావేశం నిర్వహించి న్యూ బాడ్విన్ చైర్మన్ పెద్ద అల్లుడు కీర్తి రాజు, ఉత్తుంగ కోఆపరేటివ్ బ్యాంక్ సిఇఓ రాజశేఖర్ ఈ సహస్ర ఛండిక మహా యాగానికి అత్యధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యాన్ని పొందాలని ఆహ్వానించారు. ఈ సమావేశాన్ని శిర, డా.బి.గోవిందప్పలు ఏర్పాటు చేశారు. మహా ఛండిక యాగంలో పాల్గొంటే ఐశ్వర్యం సిద్ధిస్తుందని, లోక కళ్యాణం జరుగుతుందని, మంచిగా వర్షాలు పడుతాయని, దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని, అంతా మంచే జరుగుతుందని విశ్వాసం. ఈ యాగాన్ని మైసూరు మహారాజు కాలంలో నిర్వహించగా అనంతరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ యాగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆహ్వానిస్తూ కోరారు. ఈ యాగంలో వేలాది మంది ఉద్యోగులు, పురోహితులు, పూజారులు పాల్గొంటారని తెలిపారు.

# గ్యాస్ పేలుడుతో ఇల్లు దగ్ధం

నంబులపూలకుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండల పరిధిలోని రంగనపల్లి గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళ లక్ష్మీదేవి ఇంట్లో గ్యాస్ లీక్ అయి ఒకసారిగా మంటలు చెలరేగడంతో అక్కడే నివాసం ఉంటున్న చుట్టుపక్కల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయభ్రాంతులకు గురై ఇళ్లలో నుంచి బయటికి పరుగులు తీశారు. కాగా ఇంటి నుంచి ఒక్కసారిగా అగ్నికీలలు వస్తుండటంతో ఎవరికి ఏమైంది, ఎంత మేర ఆస్తి నష్టం జరిగిందన్నది ఇంకా తెలియరాలేదు.

# మానవత్వం చాటుకున్న ముస్లిం సోదరులు

## - చిన్నారి కేయాన్ష్ వైద్యానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందచేస్తున్న ముస్లిం సోదరులు

లేపాక్షి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అరుదైన ఎస్ఎంఏ టైప్-2 వ్యాధితో పోరాడుతున్న చిన్నారి కేయాన్ష్‌ను ఆదుకునేందుకు లేపాక్షి లోని ముస్లిం మైనార్టీ సోదరులు ఉదారత చాటుకున్నారు. తమ వంతు సామాజిక బాధ్యతగా స్థానిక మసీదులో చిన్నారి తల్లిదండ్రులకు 25 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. చిన్నారి ప్రాణాలను కాపాడుకునేందుకు భారీ ఖర్చుతో కూడిన వైద్యం అవసరమని తెలుసుకున్న ముస్లిం సోదరులు ఈ విరాళాన్ని సేకరించి అందజేసినట్లు తెలిపారు. ఆపద సమయంలో తమను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ముస్లిం మైనార్టీ సోదరులకు కేయాన్ష్ కుటుంబసభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ బిడ్డ కోలుకోవాలని ప్రార్థిస్తూ అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల సొసైటీ ఖాతాదారునికి జనతా ఇన్సూరెన్స్

## - రూ.2 లక్షల చెక్కును అందజేసిన...సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు



. చెక్కును అందజేస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గోరంట్ల సహకార సంఘంలో సీకేసీసీ లోన్ ఖాతాదారుడు చౌరెడ్డి 2025 డిసెంబర్ 31న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో ఆయన కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా ఇన్సూరెన్స్ కింద మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సంఘం ప్రెసిడెంట్ చింతా గోపాలరెడ్డి, డైరెక్టర్లు పూల గంగాధర్, నబిం సూల్ చేతుల మీదుగా చౌరెడ్డి భార్య అనంతమ్మకు చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి, ఏడిసిసి బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ గోవిందరెడ్డి, యశోద, నితిన్, సొసైటీ సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల బూత్ కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యం నియామకం

## - సుబ్రహ్మణ్యంను సన్మానించిన వైసీపీ శ్రేణులు



మీడియాపై దాడులను ఖండిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గోరంట్ల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యం ఎంపికైనట్లు పట్టణ కన్వీనర్ మేదర శంకర తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ పదవుల కేటాయింపులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన గోరంట్ల మండల కన్వీనర్, పట్టణ కన్వీనర్, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం మరింతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను వైపిసి నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అక్షరంపై ఏంటి మీ రాక్షసత్వం

## - ఓ పత్రికపై వైసిపి వర్గీయులు దాడికి పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నాం

## - బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్



మీడియాపై దాడులను ఖండిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఓ పత్రికపై వైసీపీ నేతలు దాడులకు దిగటం సిగ్గుచేటని బీజేపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ పేర్కొన్నారు. రాజధాని అమరావతిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆ పత్రిక సంపాదకీయానికి సమాధానం చెప్పలేకనే వైసిపి దాడులకు పాల్పడి తిరిగి మీడియా కార్యాలయాల వద్ద నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆ పత్రికా సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని అన్ని వర్గాలు ముక్తకంఠంతో ఖండించాలని జిఎం శేఖర్ కోరారు.

# బహిరంగసభను జయప్రదం చేయండి

పుట్లూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ సిపిఐ, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 12 వరకు తలపెట్టిన పాదయాత్రతో పాటు బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను మంగళవారం మండలంలోని తక్కళ్లపల్లి, గోపరాజుపల్లి, చింతకుంట, కడవకల్లు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ అనంతపురం నుండి బండ్లపల్లి వరకు 2 రోజులపాటు పాదయాత్ర ఉంటుందన్నారు. 12వతేదీన బండ్లపల్లిలో బహిరంగసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర నాయకులు కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, తదితరులు హాజరవుతారన్నారు. కావున వ్యవసాయ కూలీలు, పేదలు, దళితులు, చేతి వృత్తిదారులు, రైతులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బాలు, పెద్దన్న, వెంకటేష్, లక్ష్మీనారాయణ, అంకాలప్ప, నాగప్ప, కుళ్లాయప్ప, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డి హయాంలో చాగల్లు, పెండేకల్లు ప్రాజెక్టులను నేనే కట్టిచ్చా



**( మొదటి పేజీ తరువాయి )** ప్రాజెక్టులను కట్టించాలని వీటి కింద మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు పైగా ఆయకట్టుకు నీళ్లు వస్తాయి అని, తద్వారా రైతులు బాగుపడతారని విజ్ఞప్తి చేశారు. ఈ పనులను పూర్తి చేయడంతో పాటు యాడికి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం తన ప్రసంగంలో యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు గాని యాడికి కాలువ వ్యవస్థ కింద మిగిలిపోయిన పనులను పూర్తికి నిధులు కేటాయింపు పై సీఎం చంద్రబాబు స్పష్టం గా హామీ ఇవ్వకపోవడం గమనించదగ్గ విషయం. యాడికి కాలవ వ్యవస్థ కింద కాలువలు, డిస్ట్రిబ్యూటరీలతో పాటు చాగల్లు, పెండేకల్లు ప్రాజెక్టుల కింద మిగిలిపోయిన పనులను ప్రభుత్వం పూర్తి చేసే విధంగా ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మంత్రి పయ్యావుల కేశవ్,జిల్లా అధికారులు తగు రీతిలో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పార్టీ బలోపేతంలో మహిళా విభాగం ఎంతో కీలకం

**( మొదటి పేజీ తరువాయి )** గంజాయి, మద్యం, డ్రగ్స్ వినియోగం పెరిగిపోవడంతో వాటి మత్తులో మహిళలపై ఆకృత్యాలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళా రక్షణ కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చి మహిళా రక్షణకు బాసటగా నిలిచారన్నారు. అయితే కూటమి పాలనలో దిశ చట్టాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. అంతేకాకుండా కూటమి పాలనలోని ఎమ్మెల్యేలు మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేదింపులకు పాల్పడుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కనీసం వారిపై చర్యలు కూడా తీసుకోలేదని ఆమె ఆరోపించారు. అదే విధంగా ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్, సెవెన్ అంటూ అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆమె విమర్శించారు. సంస్థాగతంగా వైసిపి బలోపేతం చేయడంలో భాగంగా మహిళల్లోకి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తీసుకెళ్లేందుకు వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపడుతామని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం మెడలు వంచేందుకు వైసిపి మహిళా విభాగం పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు. అమరావతి రాజధాని పేరిట లక్షల కోట్లు అవినీతికి పాల్పడేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దీనిని విమర్శిస్తూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మావిగాన్‌ని తెరపైకి తీసుకొస్తే ఓర్వలేక కూటమి నేతలు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆమె మండి పడ్డారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా విభాగం రాష్ట్ర జిల్లా నేతలతోపాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై బాలయ్య సమీ క్ష



సమీక్ష చేస్తున్న దృశ్యం



బాలకృష్ణ తో సీనియర్ నాయకులు బాచి

హిందూపురం టౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలో రూ.92.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమీక్ష చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన ప్రక్రియ జరుగుతున్న క్రమంలో 38 నుంచి 52 వార్డులు చేస్తున్న అంశాలను కమిషనర్ వివరించారు. నియోజకవర్గంలో ఇతర అభివృద్ధి పనుల పై కూడా వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య లతో సమీక్ష చేశారు. ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ లు జెవి అనిల్ కుమార్, రమేష్ కుమార్ తోపాటు పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా టిడిపి సీనియర్ నాయకులు మంగేష్ మర్యాదపూర్వకంగా బాలయ్యను కలిసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా సీనియర్ నాయకులు భాస్కర్, ఇతర నాయకులు కూడా బాలయ్యను కలిసిన వారిలో ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఏపిటిఎఫ్ అహర్నిశలు కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్‌సి, బకాయిల పెండింగ్ పరిష్కారం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు నరేష్‌కుమార్, మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి మాధవి, శేషఫణి, రాజు, రామకృష్ణ, రంగనాయకులు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులు రాష్ట్రానికి కేటాయించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి డిమాండ్ చేశారు. స్థానిక ఆర్అండ్‌బిలో పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న పాదయాత్ర పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ నెల 10 నుండి 12 వరకు పాదయాత్ర చేసి బండ్లపల్లి వద్ద జరగనున్న బహిరంగసభ జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాందాస్, మముదాబి, నజీర్, నజీమ్. వెంకటరాముడు, షఫీ, డేనియల్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని సిఎం చెప్పడం హర్షనీయం

## - ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్



శ్రీనివాస్ యాదవ్

యాడికి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పడం హర్షనీయమని ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాడికిలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ఎన్నో ఏళ్లుగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు యాడికి ప్రజలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. సోమవారం యాడికిలో జరిగిన ముఖ్యమంత్రి సమావేశంలో యాడికి పేద విద్యార్థుల పరిస్థితిని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన యాడికిలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మండలంలో ప్రతి ఏడాది దాదాపు 600 మంది 10వ తరగతి ఉత్తీర్ణత సాధిస్తున్నప్పటికీ మండలంలో జూనియర్ కళాశాల లేనందున చాలామంది ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులు బడి మానేసి కార్మికులుగా మిగిలిపోతున్నారని స్థానికంగా ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే పేద విద్యార్థులు చదువును కొనసాగిస్తారని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తామని సిఎం చెప్పడం పట్ల ఏపిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నూర్‌మహమ్మద్, రామంజి, సంఘం సభ్యులు జయప్రసాదరావు, నబీరసూల్, ప్రభాకర్‌రెడ్డి, వారిస్ రవికుమార్, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, రామాంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యల్లనూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కోమటికుంట్ల 132 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా యల్లనూరు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఏఈ పద్మనాభరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందన్నారు. ఇందుకు వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

### వేలంపాటకు అధికారుల సమక్షంలో వారపు సంత వేలం పాట

నల్లచెరువు ఏప్రిల్: 7 ప్రభాతవార్త, సచివాలయం 1 మంగళవారం వారపు సంత వేలం పాట ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వంర్యంలో నిర్వహించారు ఈ వేళ ఫోటో కార్యక్రమానికి వేలం పాట దారులు అందరు పాల్గొని వేలం పాట ప్రారంభించారు ఒక సంవత్సరం పాటు పరిమితం ఉంటుందని ఈ వేలం పాటలో వేలం పాట పాడి రోద్దం విజయ్ కుమార్ రెడ్డి 93, వేలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు వేలం పాటలో హాజరైన వారు డిప్యూటీ ఎంపీడీవో అశోక్ రెడ్డి, ఈ ఓఆర్డి బాబురావు. పంచాయతీ కార్యదర్శులు నరేష్ కుమార్, శ్రీనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SAYEDA NOORJAHA C/o SAYED RAHAMTHULLA RESIDING AT 1/21,OC COLONY, KOTHAPETA Village and Post GOOTY Mandal, ANANTAPUR District. PIN:515401, ANDHRA PRADESH, INDIA do hereby declare that I have changed my name and shall hereafter be known as **SAYED NOORJAHAN** for all purposes.

04ATP07_04ATP07.qxd 08-04-2026 AM 12:00 Page 1



# భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వీరఓబున పల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులకు ఏర్పాటు చేసిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. మన పెద్దలు సంపాదించిన ఆస్తుల వివాదాల్లో రక్తం పంచుకు పుట్టినవారే ఒకరికొకరు దాడులు చేసుకుని బంధాలను దూరం చేసుకుంటున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎంతో మంది రైతులు భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు దుర్కొన్నారని గుర్తు చేశారు. ఆస్తి మన జీవిత హక్కు అన్నారు. ఇప్పటికీ ఆ సమస్యలు అలాగే ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం గ్రామాల్లో భూ రీసర్వే నిర్వహించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అన్ని హక్కులతో అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో భూ రీసర్వేలు నిర్వహించి రైతులకు ఉచితంగా ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేశామని పేర్కొన్నారు.

రైతులు ఈ అవకాశాన్ని గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం భూ రీ సర్వే నిర్వహించి తగిన పరిష్కారాన్నిచూపుతోందన్నారు. ఇంకా మండలాల్లో చుక్కల భూములు ఆన్లైన్ మస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటిని కూడా త్వరగా పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ ధికారులకు సూచించారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో గ్రామాల్లో భూ సమస్యలు తావు లేకుండా భూ రీసర్వే నిర్వహించి అన్ని హక్కులతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తోందని తెలిపారు. ఇది ఎంతో మంచి అవకాశం ఉంది రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఓడి చెరువు మండలంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో శివప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచి సురేష్ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# చోలే మరి గ్రామంలో జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

## స్వాగతం పలికిన గ్రామస్తులు సర్పంచ్ మాజీ సర్పంచులు

రొద్దం. ఏప్రిల్ 7 ప్రభాతవార్త.
మండల పరిధిలోని చోలే మరి గ్రామంలో గ్రామ జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హిందూపురం అనంతపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి అంబికా లక్ష్మీ నారాయణలు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు సర్పంచ్ జనార్ధన్ మాజీ సర్పంచులు కులాయప్ప మారెప్ప హరిలు పెద్ద ఎత్తున మంత్రి ఎంపీలను ఘన స్వాగతం పలుకుతూ విందుకు స్వాగతం పడటం జరిగింది మంత్రి సవిత తెలుగుదేశం నాయకులు కార్యకర్తల ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి వారు ఇచ్చిన విందులో పాల్గొని వారిని సంతోషపరి చింది పంచాయతీ పరిధిలోని పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్ప ందిం చింది ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు చిన్న పయ్య వెంకటరా మిరెడ్డి చంద్రమోళియా నరసింహులు వీరాంజనేయులు రా మచంద్ర శ్రీనాథ్ చౌదరి మద్దిపాట్ల పవన్ కుమార్ మంజు మహబూబ్ బాషా మురళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు


గ్రామ జాతర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత తెదేపా నాయకులు

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్న ప్రభుత్వం ఇది

## - పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - రామగిరి మండలంలో 560మందికి పాసుపుస్తకాలు పంపిణీ - జగన్ పిచ్చి నిర్ణయాలను ఎవరూ మర్చిపోలేదన్న సునీత - ఎగువపల్లి మారెమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్

రామగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
గత కొన్నేళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపిస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మీభూ మి మీహక్కు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు రైతులు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని పెద్ద కొండాపురం, చిన్న కొండాపురం, రెడ్డివారిపల్లి, మక్కినవారిపల్లి గ్రామాల పరిధిలోని 560 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. అలాగే రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గతంలో అనేక సమస్యలు ఉండేవని.. ఇప్పుడు వాటికి పరిష్కారం చూపిం చారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడు తూ గ్రామాల్లో అనేక భూ సమస్యలను ప్రత్యక్షంగా మనం చూశామన్నారు.

అయి తే వీటికి పరిష్కారం చూపించాలంటే సమగ్రమైన సర్వే చేసి పాసుపుస్తకం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ఇష్టమొచ్చినట్టు వ్యవహరించి..సమస్యను మరింత పెద్దది చేశారన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చాక..వీటిని పరిష్కరించి.. రాజ ముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. జగన్ తన పిచ్చి పనులతో అనేక సమస్యలు సృష్టించారన్నారు. పబ్లిసిటీ కోసం తన ఫోటోలను సర్వేరాళ్లు, రైతు పాసుపుస్తకాలపై వేసుకున్నారన్నారు. ఇప్పుడు అమరావతిపై కక్షకట్టి తన పేరు ఉండాలన్న ఉద్దేశ్యంతో మావిగన్ అంటూ తుగ్లక్ తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శలు చేశారు.


: పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


: పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**మారెమ్మ అమ్మవారి జాతరలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్**

రామగిరి మండలం ఎగువపల్లి (కొత్తగేరి) గ్రామంలో మారెమ్మ అమ్మవారి ఊరి జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేలు, శ్రీరామ్‌కి ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులంతా ఐక్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత గ్రామస్థులందర్నీ పలుకరిస్తూ.. సందడిగా గడిపారు.

# అద్భుత ప్రతిభకు పీవీకేకే ఐటి వేదిక గోల్డ్ మెడల్ సాధించిన పీవీకేకే విద్యార్థిని బి.రాజ్యలక్ష్మి

అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో
పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగం విద్యార్థిని బి.రాజ్య లక్ష్మి (213ఎన్1ఎ3804), 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ విశేష ప్రతిభ కనబరిచినందుకు గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఆమె బంగారు పతకాన్ని స్వీకరించడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. విద్యా ర్థిని రాజ్యలక్ష్మి సాధించిన ఈ ఘనత, పీవీకేకే ఐటి విద్యా ప్రమాణా లు, బోధన విధానాలు, విద్యార్థుల అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోందని కళాశాల ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ..మన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే కాకు ండా జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజ్యలక్ష్మి సాధించిన ఈ గోల్డ్ మెడల్ మా సంస్థకు విశిష్ట గౌరవాన్ని తెచ్చి, మా విద్యా ప్రమాణాలను రాష్ట్ర స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిలిపింది" అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా.బండిరమేష్ బాబు మాట్లాడుతూ..విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, వారికి సరైన మార్గద ర్శనం అందించడం మా ముఖ్య లక్ష్యం. రాజ్యలక్ష్మి సాధించిన ఈ విజయం మా బోధన ప్రమాణాల ప్రతిబింబం" అని తెలిపారు. యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, విభాగా ధిపతి డా.వెంకటేష్, ఏఓ డా.మనోహర్ రెడ్డి, అనురాగ్ రెడ్డి కూడా విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.


గవర్నర్ చేతులు మీదుగా గోల్డ్ మెడల్ ను అందుకుంటున్న విద్యార్థిని బి.రాజ్యలక్ష్మి


విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్, తదితరులు

# తాగునీటి పథకం పనులను ప్రారంభించండి !

## - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కాలవ

అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో
రాయదుర్గం పట్టణంలోని సుమారు 70వేల మందికి తాగునీరు అందించే అమృత్ 2 పథకం పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్ అధికారులతో చర్చించారు. పంపింగ్ స్టేషన్, ఫిల్ట్రేషన్ పాయిం ట్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో చేపట్టబోయే రక్షిత మంచినీటి నిల్వ ట్యాంకు లు, ప్రధాన సరఫరా పైప్ లైన్, ఇంటింటికి నీటి పంపిణీ గురించి వారితో మాట్లాడారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి జిందాల్ షా సంస్థ అగ్రిమెంట్ చేసుకున్నందున వెంటనే పనులు ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేసు కోవాలన్నారు. ట్యాంకుల నిర్మాణానికి అవసరమైన స్థల ఎంపికపై ము న్సిపల్ అధికారులతో చర్చించాలని సూచించారు.

అలాగే ప్రాథమిక స్థాయిలో అవసరమైన ఏర్పా ట్లను గుర్తించి ముందే చేసుకోవా లన్నారు. సంస్థ నిర్వాహకులతో ఈ విషయ ంపై చర్చించి త్వరగా పథకాన్ని ప్రారంభించేలా చూడాలన్నారు. పనులు చేపట్టడానికి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని ఇంజనీర్లను ఆ యన ప్రశ్నించారు. పని ప్రారంభానికి ప్రాథమిక ఏర్పాట్లు చేసుకున్నామని అధికారు లు తెలియజేశారు. కాంట్రాక్ట్ సంస్థ యాజమాన్యంతో ఓసారి చర్చి ంచి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తా మన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగం ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ సూర్య నారాయణ, జిందాల్ షా కంపెనీ ప్రతి నిధు లు శ్రీనివాస్, రత్నాకర్ సమావేశంలో పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణ ప్రజ లకు శుద్ధి చేసిన తాగునీటిని సమృ ద్ధిగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వ అమృత్ 2 పథకం కిం ద రూ.72.32 కోట్ల వ్యయ ంతో ప్రాజెక్ట్ అమలులోకి తీసు కువచ్చింది. సమ్మర్ స్టోరేజ్ ట్యా ంక్ నుండి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వరకు 16.5 కి.మీ పొడ వుతో పంపింగ్ మెయిన్ పైప్‌లైన్ ఏర్పా టు చేస్తారు. ప్రస్తుత వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద రోజు కు 8 మిలియన్ లీటర్ల సామ ర్థంతో కొత్త నీటి శుద్ధి కే ంద్రాన్ని నిర్మించాల్సి ఉంది. పట్టణంలో నీటి నిల్వ కోసం మొత్తం 4 రిజ ర్వాయర్లను బళ్లారి రోడ్ చెక్ పోస్ట్, మొలకల్మూరు రోడ్, కోతి గుట్ట, గౌడ లేఅవుట్ ప్రాంతాల్లో నిర్మి స్తారు. పట్టణ వ్యాప్తంగా 58.5 కి.మీ మేర డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ అభివృద్ధి చేయడం ద్వారా మొత్తం 5,382 ఇళ్లకు తాగునీటి కనెక్షన్లు కల్పించడం జరుగుతుంది.


అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి..

## - ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
కదిరి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి కదిరి చుట్టుపక్కల పది మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వస్తారని వచ్చిన ప్రతి ఒక్కరికి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. కొంతమంది నిర్లక్ష్య ఫలితంగా ఫిర్యాదులు వస్తున్నాయని అలాంటివారు పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాల ప్రాంతాల్లో అపరిశుభ్రత ఎక్కువ ఉందని వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. తక్షణమే ఆసుపత్రి ప్రహరీ గోడను నిర్మించాలని నిధుల కొరత ఉంటే ఆసుపత్రి అభివృద్ధి నిధులు నిర్మించేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి అన్నా క్యాంటీన్ త్వరలోనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిష నర్‌కు ఆదేశించారు. ఈ సమా వేశంలో ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ హుస్సే న్, ఆర్డీవో వివిఎస్ శర్మ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# కామ్రేడ్ రామకృష్ణ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

## - రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు నవాబ్ శాలి దాదాగాంధీ

అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో
కామ్రేడ్ రామకృష్ణ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు నవాబ్ శాలి దాదాగాంధీ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ నవాబ్ శాలి దాదా గాంధీ గారు పత్రికా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ ఈనెల 10 తేదీన ఉదయం 10 గంటలకు సమతా గ్రామం పంగల్ రోడ్డు నుండి దాదాపు 40 కిలోమీటర్ల పాదయాత్ర బండ్లపల్లి వరకు భారతీయ జనతా పార్టీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి పేరును మార్చి వికసిత్ భారత జి రామ్ జీ (గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజిక మిషన్ గ్రామీణ్ ) అనే పేరు మార్చి భారతదేశంలో ఉన్న ప్రతి రాష్ట్రం మీద దాదాపు ఈ పథకం కోసం ఖర్చు 40 దాకా రాష్ట్రాలే భరించే విధంగా చేస్తూ బిల్లు ప్రతిపాదించే ఆమోదించడం చాలా బాధాకరమైనటువంటి విషయమే కాక మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశానికి అవమానకరంగా భావించడమే కాకుండా ఏదైతే భారతీయ జనతా పార్టీ వికసిప్ భారత్ జి రామ్ జీ పేరు మార్చి చేస్తున్న ఈ పథకం భవిష్యత్తులో నిర్వీర్యం చేయడం కోసం రాష్ట్రాల మీద భారం వేసినట్లు భావి స్తున్నామన్నారు. అంతేకాక గ్రామీణ ప్రాంతాల పని దినాలను కూడా 125 రోజుల వేతన హామీ ఉపాధి కల్పించేలా చేయడం చాలా దుర్మార్గమనిన్నారు. పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ ఈ పాదయాత్రకు మద్దతుగా సిడబ్ల్యుసి మెంబర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రెవెన్యూ శాఖ మంత్రి ప్రస్తుతం విరఘువీరా రెడ్డి, ఇండియా కూటమిలో భాగస్వామి అయినటువంటి పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొంటున్నాయని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని సంఘీభావం తెలుపాలని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి మీడియా సమా వేశంలో పార్టీ సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి నవాబ్ జాకీర్ హుస్సే న్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు రామ్‌చరణ్ యాదవ్, కేకేసి జిల్లా అధ్యక్షులు అబ్బాస్ రామంజి, నారాయణస్వామి తదితరులు నాయకులు పాల్గొన్నారు.


నవాబ్ శాలి దాదాగాంధీ

# ఆర్థిక వనరులను వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలి

## -బడ్జెట్ అవుట్ రీచ్ సమీక్షలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఏప్రిల్07 ప్రభాతవార్త
.ప్రభుత్వం అందించే ఆర్థిక వనరులను ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి బాటలు వేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకసూచించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థలోని కమిషనర్ ఎం.జస్వంతరావు అధ్యక్షతన కమిషనర్ ఛాంబర్ అర్బన్ నియోజకవర్గ బడ్జెట్ అవుట్ రీచ్ సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 'మున్సిపల్', విద్య, వైద్యం, మెప్మా, ఐసిడిఎస్, రెవెన్యూ, డిఆర్‌డిఏ అధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గానికి రూ.475 కోట్లు నిధులు మంజూరైయ్యాయని, ఈ నిధులు ఆయా శాఖలకు కేటాయించారని, వీటిని సకాలంలో వృధా కాకుండా సద్వినియోగం చేయాలని కోరారు. ఆర్థికఇబ్బందులు దృష్ట్యా ప్రతి ఒక్క విభాగం అధి కారులు సమన్వయంతో వ్యవహరించి ప్రభుత్వం అందించే నిధులను వినియోగించి అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కష్ట కాలంలో అర్బన్‌కు నిధులు కేటా యించడం పట్ల మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఎమె ్మల్యే అభినందనలు తెలిపారు.


బడ్జెట్ అవుట్ రీచ్ సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, కమిషనర్ జస్వంతరావు

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

## - మారెమ్మ ఆలయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం - పాల్గొని ప్రారంభించిన...జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, సినీ నిర్మాత జిఎం సురేష్

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా మంగళ వారం గుమ్మయ్యగారిపల్లి మారెమ్మ దేవాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు వివిధ ప్రాంతాల నుండి దాదాపు 120 మంది వృద్ధులు, గ్రామ ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. హాజరైన వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ జి.ఎం.సురేష్ మాట్లాడుతూ "సమాన ఆరోగ్యం - ప్రతి ఒక్కరి హక్కు" అని పేర్కొన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, కుటుంబం, గ్రామం, సమాజం ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలు పునిచ్చారు. మంచి ఆరోగ్య అలవాట్లను అలవరచుకుని జీవన ప్రమాణాలను మెరుగుపరుచు కోవాలని సూచించారు.

ఈ ఉచిత మెడికల్ క్యాంపులు పేద ప్రజలకు ఎంతో ఉపయో గకరమని, అందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలి పారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ భక్తవత్సలం మాటా ్లడుతూ ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటిస్తూ, ఆర్గానిక్ ఆహారాన్ని వినియో గించాలని, బయట ఆహారాన్ని తగ్గించి ఇంటి వంట కాలను తీసుకోవాలని సూచించారు. మారెమ్మ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ దేవరాజ్‌స్వామి మాట్లాడు తూ రెడ్ క్రాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి క్యాంపులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, అందరూ ఉచిత వైద్య సేవలను వినియో గించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి జి.బి. విశ్వనాథ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రవర్తి హాజరైన వారికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, జీవిత సభ్యురాలు సాయిదర్శిని, వాలంటీర్లు, పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్


ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## పత్రిక కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఏప్రిల్07 ప్రభాతవార్త
పత్రిక కార్యాలయంపై దాడిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర ఖండించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వైఎస్‌ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిచ్చితుగ్లక్‌గా వ్యవహరిస్తూంటే దానిని ప్రశ్నించడం తప్పా అంటూ నిలదీశారు. వైసిపి నాయకులు గతంలో సైతం దాడులకు పాల్పడుతూ రౌడీల్లాగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రజలు కేవలం 11స్థానాలకే పరిమితం చేసినా వైఎస్ జగన్‌కు బుద్ధి రాలేదని, ఇప్పటికైనా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా, అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు.


ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## ఏకైక రాజధానిగా అమరావతి

### -రాష్ట్రపతి ఆమోద ముద్రపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

అనంతపురం ఏప్రిల్07 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేయడం పట్ల అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణ చట్టబద్ధత తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలకు రాజధానిపై సందిగ్ధం లేకుండా చేయడం పట్ల ప్రజలు సైతం హర్షిస్తున్నారన్నారు. ఆ బిల్లు ఇంత వేగవంతంగా ఆమోదం పొందేందుకు సహకరించిన దేశ రాజకీయ పార్టీలకు ఆయన అభినందనలు తెలిపారు.


ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఎఫ్ ఎం డి వ్యాక్సినేషన్ తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
అనంత రూరల్ మండలం కందుకూరులో ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ నిర్వహణ కార్యక్రమాన్ని మంగళవారం డిప్యూటీ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాడి రైతులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సినే షన్ పై వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు లింగ నిర్ధారిత వీర్యం పైన రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషా,వెటర్నరీ అసిస్టెంట్లు,అటెండర్లు పాల్గొన్నారు.


కందుకూరు గ్రామంలోని పాడి రైతులతో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్.

# సీపీఐ పాదయాత్రకు వేలాదిగా తరలిరండి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్

గుంతకల్లు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ సీపీఐ అనుబంధ సంఘం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 12 వరకు తలపెట్టిన పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన పట్టణ, మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం నుండి బండ్లపల్లి వరకు పాదయాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రమే 90 శాతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాల్సి ఉన్నందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీకి చేతులెత్తేసే ప్రమాదం పొంచి ఉందన్నారు. 12 ఏళ్ల మోడీ పాలనలో ప్రజలకు, రైతులకు చేసిందేమీ లేదన్నారు. పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, ప్రముఖులు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, నాయకులు దేవేంద్ర, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శులు మురళీ కృష్ణ, రామాంజనే యులు యాదవ్, నాయకులు సురేష్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్